నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# జగిత్యాల

ఆదివారం 5 నవంబర్ 2023
SUNDAY, NOVEMBER 5, 2023 | JAGTIAL | పేజీలు : 12 PAGES

# మరోసారి అధినేత

- ఈ నెల 13 నుంచి సీఎం కేసీఆర్ రెండో విడుత ప్రచారం
- 17 నుంచి ఉమ్మడి జిల్లాలో మరో ఏడు చోట్ల ప్రజా ఆశీర్వాద సభలు
- 7న మంథని, పెద్దపల్లిలో..

బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ మరోసారి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ప్రజా ఆశీర్వాద సభలకు రానున్నారు. ఈ నెల 13 నుంచి రెండో విడుత ప్రచారానికి శ్రీకారం చుడుతున్న ఆయన, 17వ తేదీ నుంచి ఏడు చోట్ల సభల్లో పాల్గొననున్నారు. 17న కరీంనగర్, చొప్పదండి, హుజూరాబాద్, 20న మానకొండూర్, 24న రామగుండం, 26న జగిత్యాల, వేములవాడలో సభలకు హాజరుకానున్నారు. కాగా, మొదటి విడుతకు సంబంధించి గత నెల 15 హుస్నాబాద్, 17న సిరిసిల్ల, ఈ నెల 2న ధర్మపురి, 3న కోరుట్లలో హాజరు కాగా, ఈ నెల 7న పెద్దపల్లి, మంథనిలో జరిగే సభలో పాల్గొననున్నారు.

**- కరీంనగర్, నవంబర్ 4(నమస్తే తెలంగాణ ప్రతినిధి)**







మెట్‌పల్లి: మహిళను ఓటు అభ్యర్థిస్తున్న డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



కరీంనగర్: 9వ డివిజన్‌లో మంత్రి గంగుల రోడ్‌షోకు భారీగా తరలివచ్చిన స్థానికులు



చొప్పదండి: వృద్ధురాలికి దండం పెట్టి ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే సుంకె



..మధ్యపేజీలో

# గడపగడపకూ..

## ప్రచారంలో హోరెత్తిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థులు

- దూసుకుపోతున్న గులాబీ శ్రేణులు
- గొల్లపల్లిలో మంత్రి కొప్పుల ప్రజా ఆశీర్వాద యాత్ర
- ఇంటింటా విస్తృత ప్రచారం
- రాయికల్‌లో జగిత్యాల అభ్యర్థి, ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ ఓట్ల అభ్యర్థన
- చొప్పదండిలో ఎమ్మెల్యే సుంకె రవిశంకర్
- నీరాజనం పడుతున్న జనాలు

బీఆర్ఎస్ అభ్యర్థులు జోరుగా ప్రచారం చేస్తున్నారు. ప్రత్యర్థి పార్టీలకు అందని విధంగా దూసుకుపోతున్నారు. ఎక్కడ చూసినా జనం నీరాజనం పడుతున్నారు. ఒక పక్క నామినేషన్ల పర్వం ప్రారంభమైనప్పటికీ కొన్ని పార్టీలు ఇంకా తమ అభ్యర్థులను కూడా ప్రకటించని పరిస్థితుల్లో ఉండగా, బీఆర్ఎస్ అభ్యర్థులు నిత్యం జనంలోనే ఉంటూ వారి మన్ననలు పొందే ప్రయత్నంలో ఉన్నారు. జిల్లాలోని జగిత్యాల, కోరుట్ల, ధర్మపురితోపాటు చొప్పదండి నియోజకవర్గంలోని మల్యాల, కొడిమ్యాల మండలాలల్లో బీఆర్ఎస్ అభ్యర్థులే కాకుండా వాళ్ల కుటుంబ సభ్యులు, పార్టీ కార్యకర్తలు కూడా విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను, ఆ పార్టీ ఇచ్చిన మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ గెలుపే లక్ష్యంగా ముందుకెళ్తున్నారు.

**-జగిత్యాల, నవంబర్ 4 (నమస్తే తెలంగాణ)**



రాయికల్ : ఇటిక్యాలలో పార్టీలో చేరిన వారితో కలిసి విజయకేతనం చూపిస్తున్న జగిత్యాల అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ ఎం. సంజయ్‌కుమార్

# అప్పుడెట్లుండె.. ఇప్పుడెట్లయింది

- నాడు కష్టాలు, కన్నీళ్లు తప్ప సంతోషం ఉన్నదా..?
- స్వరాష్ట్రంలోనే సంక్షేమ పాలన • అభివృద్ధి చేశా.. అండగా ఉన్న • మరొకసారి ఆశీర్వదించండి
- జగిత్యాల అభ్యర్థి, ఎమ్మెల్యే డా. ఎం సంజయ్‌కుమార్
- మైతాపూర్, ఇటిక్యాలలో ఎమ్మెల్సీ రమణతో కలిసి విస్తృత ప్రచారం

.. 12లో

# బీఆర్ఎస్‌తోనే సమగ్ర అభివృద్ధి

- బీఆర్ఎస్ చొప్పదండి అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్
- 4, 5, 6వ వార్డుల్లో ప్రచారం

.. 12లో

# ప్రజలే నా బలం

- మీ ఆశీర్వాదంతోనే ఈ స్థాయిలో ఉన్న
- మీ నమ్మకాన్ని ఏనాడూ వమ్ము చేయలే
- మళ్లీ దీవించండి.. ప్రాణం ఉన్నంత వరకూ మీతోనే ఉంటా
- కాంగ్రెస్‌ను నమ్మితే మోసపోతం
- అరవై ఏండ్లు అధికారంలో ఉండి చేసిందేమీ లేదు
- ధర్మపురి అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్
- గొల్లపల్లిలో ప్రజా ఆశీర్వాద యాత్ర

.. వివరాలు 12లో



గొల్లపల్లి : రాఘవపట్నంలో ధర్మపురి అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు తిలకం దిద్దుతున్న మహిళ